మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు

మనుబోలు: విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దని గూడూరు 7వ జిల్లా అదనపు జడ్జి నాగపవన్ సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మనుబోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం అయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే మనుబోలులో సీఐ శివ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటు పడితే ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా మత్తు పదార్థాలు విక్రయిస్తుంటే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బీవీ సులోచనారాణి, కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



మనుబోలు : విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న న్యాయమూర్తులు, సీఐ తదితరులు

⇨ **పొదలకూరు:** మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలో గురువారం విద్యార్థులు, పోలీసులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్సై ఎస్కే హనీఫ్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దని సూచించారు. డ్రగ్స్ కోరల్లో ఇరుక్కుంటే బయటపడటం కష్టమన్నారు. అనంతరం విద్యార్థులు, అధికారులు కలిసి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, డాక్టర్లు నజ్మా, శివకృష్ణ, ఎక్సైజ్ ఎస్సై అంజయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ముత్తుకూరులో..

మండల కేంద్రం ముత్తుకూరులో విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. సీఐ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఇందుకూరుపేట: మాదక ద్రవ్యాలతో ఆరోగ్యం సర్వనాశనం అవుతోందని, ప్రతిఒక్కరూ వాటికి దూరంగా ఉండాలని ఎస్సై నాగార్జునరెడ్డి అన్నారు. ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని మండలంలోని కొత్తూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పాల్గొని, మాట్లాడుతూ కొందరు యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని, వాటిని దూరం చేసేందుకు అందరూ కలసికట్టుగా పోరాడాలన్నారు. తొలుత విద్యార్థులతో కలిసి కొత్తూరు జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి సాయిబాబా గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. ఎక్సైజ్ ఎస్సై హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

⇨ **విడవలూరు:** స్థానిక పీఆర్ఆర్-వీఎస్ ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ దీనదయాల్, బి.సుజాత మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు అత్యంత ప్రమాదకరమని, వీటికి ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం కళాశాల నుంచి ర్యాలీగా బయలుదేరి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డి.ఈశ్వరయ్య, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత బాధ్యతగా వ్యవహరించాలి

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: యువత భవిష్యత్ పట్ల బాధ్యతగా ఉండాలని బుచ్చిరెడ్డిపాళెం సీఐ శ్రీనివాసరెడ్డి అన్నారు. మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కృష్ణచైతన్య డిగ్రీ కళాశాలలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల భవిష్యత్ అంధకారమవుతుందన్నారు. మత్తు పదార్థాలు ఎవరైనా అమ్ముతున్నా, కొంటున్నా తమకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఎస్సై సంతోష్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ చిరంజీవి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



పొదలకూరు : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



ఇందుకూరుపేట : మాట్లాడుతున్న ఎస్సై



విడవలూరు: ర్యాలీలో పాల్గొన్న అధ్యాపకులు



మనుబోలు : విద్యార్థుల మానవహారం



ముత్తుకూరులో..

క్లుప్తంగా

భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి

• కమిషనర్ నందన్



నూతన భవన నిర్మాణాలకు అనుమతులపై ఆరాతీస్తున్న కమిషనర్ నందన్

నెల్లూరు సిటీ: నగరపాలక సంస్థ పరిధిలో లేఅవుట్‌ల ఏర్పాటు, నూతన భవన నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు తప్పనిసరి అని కమిషనర్ వైఓ నందన్ పేర్కొన్నారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మూలాపేట, ఖుద్దూస్ నగర్, సవరాల వీధి, మినీ బైపాస్, ఏఎమ్మార్ లేఅవుట్ పరిసర ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు. డివిజన్ పరిధిలోని వివిధ భవనాలకు ఉన్న అనుమతులు, నిర్మాణ పరిధిని కమిషనర్ కొలతలు వేయించి పోల్చి చూశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని అన్ని నిర్మాణాలు అనుమతుల మేరకే జరుగుతున్నాయా.. అనేది పర్యవేక్షించాలని వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు. అనధికార కట్టడాలు, అనుమతులు అతిక్రమించిన భవనాలకు నోటీసులు జారీ చేసి చార్జ్‌షీట్‌లు దాఖలు చేయాలని సూచించారు. రోడ్లను ఆక్రమిస్తూ చేపడుతున్న నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకునేలా యజమానులను హెచ్చరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ హిమబిందు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

29న ప్రతిభా పురస్కారాల ప్రదానం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): జిల్లాలోని అగ్నికుల క్షత్రియ, వన్నెకుల క్షత్రియ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం ఈనెల 29న జరుగుతుందని అగ్నికుల క్షత్రియ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని మూలాపేటలో ఉన్న వీర శైవకల్యాణ మండపంలో ఆదివారం ఉదయం అగ్నికుల క్షత్రియ, వన్నెకుల క్షత్రియ, వన్నెకాపు, వన్నెరెడ్డి, పల్లెకాపు, పల్లెరెడ్డి కులాలకు చెందిన పదో తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు, నీట్ ర్యాంకర్లకు పురస్కారాలు, బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. ఈనెల 28వ తేదీలోగా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 89856 37954, 94401 87261, 92464 22315 నంబర్లను సంప్రదించాలని కోరారు.

మూడ్రోజులపాటు తెలుగు భాషోత్సవాలు



తెలుగు భాషోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): పుర మందిరంలో వచ్చే ఆగస్టు 29, 30, 31వ తేదీల్లో తెలుగు భాషా ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలుగు భాష, సాహితి, సాంస్కృతిక సేవా సంస్థ వారు గురువారం తెలిపారు. అందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు, పోస్టర్లను కాకుటూరులోని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో ఆవిష్కరించినట్లు వారు నెల్లూరులో వివరించారు. తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. జిల్లా రచయితలు, రచయిత సంఘాల కూటమి సహకారంతో ఉత్సవాలు జరుగనున్నాయన్నారు. కార్యక్రమంలో అధ్యయన కేంద్రం సంచాలకుడు మాడభూషి సంపత్‌కుమార్, రచయితలు డాక్టర్ పెరుగు రామకృష్ణ, టేకుమళ్ల వెంకటప్పయ్య, కేంద్ర బాలసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలు జిల్లేళ్ల బాలాజీ, డాక్టర్ గంగిశెట్టి శివకుమార్, సేవ అధ్యక్షుడు కంచర్ల సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా..



పర్వతరెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న చలపతిరావు

కొడవలూరు: వైఎస్సార్‌సీపీ నగర సమన్వయ కర్త, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నగరంలోని ఆయన కార్యాలయంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఆక్రమణలపై చర్యలు

వెంకటాచలం: మండలంలోని కనుపూరు చెరువు ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆక్రమణల కారణంగా ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు ఇటీవల ఫిర్యాదులు ఎక్కువయ్యాయి. దీంతో జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కనుపూరు చెరువు విస్తీర్ణం చుట్టూ జేసీబీ యంత్రంతో తవ్వించి, హద్దులు ఏర్పాటు చేస్తున్నారు.

రామలింగేశ్వరుని హుండీ కానుకల లెక్కింపు

విడవలూరు: మండలం రామతీర్థం గ్రామంలో కొలువైన రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో హుండీ కానుకల లెక్కింపును ఈఓ మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 16 నుంచి 26వ తేదీ వరకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా మొత్తం రూ.4,18,853లు వచ్చిందన్నారు. గతేడాదితో పోల్చుకుంటే రూ.3,851 రాబడి తగ్గిందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అత్తిరాల సురేష్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మానేగుంటపాడులో లార్వా సర్వే

కొడవలూరు: మండలంలోని మానేగుంటపాడులో కొడవలూరు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది గురువారం లార్వా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి లార్వా ఉండే ప్రదేశాలను గుర్తించి నిర్వీర్యం చేశారు. హెచ్ఎస్ వి.రామ్మోహన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో మురుగునీరు లేదా చెత్తాచెదారాలు నిల్వ ఉంటే దోమల ఉత్పత్తి జరిగి వ్యాధులకు మూలమవుతాయన్నారు. ఇంటి పరిసరాల్లోని తొట్టెలు, పాత టైర్లు, టెంకాయ చిప్పల్లోనూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో దోమలు కుట్టకుండా దోమతెరలు వినియోగించడం శ్రేయస్కరమన్నారు. కార్యక్రమంలో హెచ్ఏ షఫీఉద్దీన్, ఎంఎల్‌హెచ్‌పీ సుష్మ, ఏఎన్ఎం నదియ, ఆశా కార్యకర్త కిషోరమ్మ పాల్గొన్నారు.



అంకమ్మ తల్లికి విశేష పూజలు

విడవలూరు: విడవలూరు గ్రామ దేవతగా కొలువైన అంకమ్మతల్లికి 14వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని అర్చకుడు కొర్నా గిరి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఉదయం నుంచి అభిషేకం, కుంకుమార్చన, సాయంత్రం పూలంగా సేవ గావించారు. రాత్రి పల్లకిసేవను వైభవంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉభయకర్తలుగా డాక్టర్లు సాయిబాబా-మస్తానమ్మ దంపతులు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించగా, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పూలంగి సేవలో అంకమ్మ తల్లి

రామాలయ నిర్మాణానికి నగదు విరాళం



నగదు అందజేస్తున్న దాతలు

పొదలకూరు: పట్టణంలో రామాలయ నిర్మాణానికి గురువారం వూకోటి రామయ్య - రమణమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, సుధాకర్ రూ.3,03,348 నగదును కమిటీకి అందజేశారు. ఇటీవల రామమందిరాన్ని తొలగించి అదే స్థలంలో రామాలయాన్ని నిర్మించేందుకు భక్తులు, ఉభయకర్తలు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి నగదు విరాళాలు సమకూర్చుకుంటున్నారు. కార్యక్రమంలో కోనం చినబ్రహ్మయ్య, తుమ్మల శ్రీనివాసులు, తుమ్మల ప్రసాద్, మందా రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ కేటాయింపులపై చర్యలు తీసుకోండి



మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

నెల్లూరు రూరల్: జిల్లాలో అభివృద్ధి పనులకు అవసరమైన భూముల కేటాయింపుపై సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో అధికారులతో భూ సేకరణపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలు రైల్ ఓవర్ బ్రిడ్జిలకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్, బుచ్చిరెడ్డిపాళెం-దగదర్తి రోడ్డు, గెలకపాడు- వీరాయపాళెం వాటర్ పైపులకు సంబంధించి విరువూరు గ్రామంలో భూసేకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. అలాగే రామాయపట్నం పోర్టు ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు అవసరమైన భూమి వివరాలపై సమీక్షించారు. బద్వేలు- నెల్లూరు ఫేజ్-1, ఫేజ్- 2లకు సంబంధించి భూ సేకరణ పనులపై వివరాలు అడిగి తెలుసుకుని పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కృష్ణపట్నం పోర్టు ఫేజ్-3, వివిధ అటవీ అనుమతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, రెవెన్యూ డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌తో కోవూరు ఎమ్మెల్యే భేటీ

• షుగర్ ఫ్యాక్టరీ సమస్యల పరిష్కారానికి వినతి

నెల్లూరు రూరల్ : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కలెక్టర్ ఆనంద్‌తో ఆయన చాంబర్‌లో గురువారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మికుల బకాయిల చెల్లింపుపై చర్చించారు. కోవూరు నియోజకవర్గంలోని వివిధ పెండింగ్ సమస్యలను ఆమె కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

కాకాణి పూజిత పరామర్శ



వెంకటరమణయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న పూజిత

వెంకటాచలం: మండలంలోని తాటిపర్తిపాళెం గ్రామానికి చెందిన గుమ్మా వెంకటరమణయ్య కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత గురువారం పరామర్శించారు. వెంకటరమణయ్య ఈనెల 12వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పూజిత గురువారం తాటిపర్తిపాళెం వచ్చి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొణిదెన మోహన్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యుడు వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి, నాయకులు కొణిదెన విజయభాస్కర్‌నాయుడు, గుమ్మా మోహన్, డేగా శ్రీనివాసులు, మందల పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

కసుమూరు దర్గా హుండీ కానుకల లెక్కింపు

వెంకటాచలం: దక్షిణ భారతదేశంలో ఎంతో ప్రసిద్ధి చెందిన కసుమూరు గ్రామంలోని మస్తాన్‌వలీ దర్గా హుండీ కానుకల లెక్కింపు గురువారం ఉదయం ప్రారంభమైంది. వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్ శాఖ సమక్షంలో, గ్రామస్తులు, దర్గా ముజావర్ల పర్యవేక్షణలో లెక్కింపు కార్యక్రమం రెండురోజులపాటు సాగుతుందని బోర్డు అధికారులు తెలిపారు. గతేడాది హుండీ నగదు భారీస్థాయిలో పక్కదారి పట్టిందనే ఆరోపణలు వచ్చాయి. ఈసారైనా లెక్కింపు పారదర్శకంగా జరగాలని భక్తులు కోరుతున్నారు.



నగదు లెక్కిస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

పొదలకూరు: మండలంలోని విరువూరు అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాచలం ఐసీడీఎస్ సీడీపీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు. 3 ఏళ్ల వయసు నిండిన పిల్లలను కేంద్రాల్లో చేర్పించాలని, ఐదేళ్లు నిండిన పిల్లలకు ప్రీ స్కూల్ సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సీహెచ్ ఆదినారాయణమ్మ, రమణమ్మ, పాఠశాలల టీచర్లు అనూరాధ, కల్యాణి, అంగన్‌వాడీ టీచర్లు మాధురి, చంద్రకళ, జ్యోతి, ఆయా రాధ తదితరులు పాల్గొన్నారు.



గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న పిల్లలు, సీడీపీఓ

నిమ్మకు తగ్గిన డిమాండ్

పొదలకూరు: నిమ్మ ధరలు పెరగడం లేదు. దేశవ్యాప్తంగా డిమాండ్ లేకపోవడంతో వ్యాపారులు ఎగుమతులను సైతం తగ్గించేశారు. ప్రస్తుతం కిలో నిమ్మకాయల ధర రూ.20 నుంచి రూ.25 మాత్రమే ఉంది. రైతులకు కోతలు, మార్కెట్‌కు తరలిస్తున్న ఖర్చులు కూడా గిట్టుబాటు కావడం లేదు. వచ్చిన కాయలను వ్యాపారులు రాసులుగా పోసుకుని గ్రేడింగ్ చేసి పెట్టుకుని రెండు, మూడురోజుల తర్వాత ఎగుమతులు చేసుకుంటున్నారు. దీనికి తోడు దేశావ్యాప్తంగా వాతావరణం చల్లబడటం, ఉత్తర భారతదేశంలో తేలికపాటి వర్షాలు కురుస్తుండటంతో నిమ్మకు పూర్తిగా డిమాండ్ పడిపోయింది. ఫలితంగా ఎగుమతులు భారీగా తగ్గిపోయి వ్యాపారులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు రైతులు కాయలు కోస్తే నష్టం వస్తుందని వదిలివేస్తున్నట్టు తెలుస్తోంది. నాణ్యత తక్కువగా ఉన్న కాయలనైతే చెట్లకే వదిలిపెడుతున్నారు. ప్రతి ఏడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో చలితీవ్రత అధికంగా ఉన్నా ఇంతదారుణంగా ధరలు పడిపోలేదని వ్యాపారులే అంటున్నారు. ఈ ఏడాది నిమ్మ మార్కెట్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్టు వాపోతున్నారు.



మార్కెట్‌కు వచ్చిన నిమ్మకాయలు


గణనాథుని బొమ్మలకు భలే గిరాకీ

• పోటీపడి తయారీ

పొదలకూరు: వినాయకుని విగ్రహాలకు డిమాండ్ పెరిగింది. పోటీపడి తయారు చేస్తున్నారు. కొందరు పొదలకూరు పట్టణంలో దశాబ్ద కాలంగా విగ్రహాలను తయారు చేస్తూ జీవనోపాధిగా మార్చుకున్నారు. సెప్టెంబర్‌లో వినాయక చవితి ఉండటం వల్ల ఇప్పటి నుంచే గ్రామీణ ప్రాంతాల నుంచి యువకులు వచ్చి బొమ్మలను పరిశీలించి అడ్వాన్సులు చెల్లిస్తున్నారు. రాజస్తాన్ ప్రాంతం నుంచి పొదలకూరుకు వచ్చిన కొందరు తయారీదారుల వల్ల పోటీ పెరిగింది. ఫలితంగా భక్తులకు బొమ్మల ధరలు అందుబాటులో లేవంటున్నారు. ఆరునెలలపాటు కష్టించి పనిచేస్తే వినాయచవితికి గ్రామాల్లో భక్తులకు బొమ్మలను అందించగలరు. కొందరు ఉత్సవ కమిటీ సభ్యులు పండగ రెండు, మూడు నెలల ముందుగానే తమకు కావాల్సిన డిజైన్‌ను కోరితే నైపుణ్యంతో విగ్రహాన్ని అందించే తయారీదారులున్నారు. పట్టణంలోని పద్మావతినగర్‌లో ఏటా వివిధ రకాల ఆకృతులతో బొమ్మలను తయారు చేస్తున్నారు. పెరిగిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్, సున్నం, ఇతర ముడిపదార్థాలు, రంగులు వేసేందుకు అందించే కాంట్రాక్టు తదితర లెక్కలు చూసుకుని బొమ్మల ధరలను పెంచుతున్నట్టుగా తయారీదారులు వెల్లడించారు.



పెయింట్ వేస్తూ..



రంగులద్దిన తర్వాత వినాయకుడి బొమ్మ

క్లుప్తంగా

భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి

• కమిషనర్ నందన్


నూతన భవన నిర్మాణాలకు అనుమతులపై ఆరాతీస్తున్న కమిషనర్ నందన్

నెల్లూరు సిటీ: నగరపాలక సంస్థ పరిధిలో లేఅవుట్‌ల ఏర్పాటు, నూతన భవన నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు తప్పనిసరి అని కమిషనర్ వైఓ నందన్ పేర్కొన్నారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మూలాపేట, ఖుద్దూస్ నగర్, సవరాల వీధి, మినీ బైపాస్, ఏఎమ్మార్ లేఅవుట్ పరిసర ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు. డివిజన్ పరిధిలోని వివిధ భవనాలకు ఉన్న అనుమతులు, నిర్మాణ పరిధిని కమిషనర్ కొలతలు వేయించి పోల్చి చూశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని అన్ని నిర్మాణాలు అనుమతుల మేరకే జరుగుతున్నాయా.. అనేది పర్యవేక్షించాలని వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు. అనధికార కట్టడాలు, అనుమతులు అతిక్రమించిన భవనాలకు నోటీసులు జారీ చేసి చార్జ్‌షీట్‌లు దాఖలు చేయాలని సూచించారు. రోడ్లను ఆక్రమిస్తూ చేపడుతున్న నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకునేలా యజమానులను హెచ్చరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ హిమబిందు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

29న ప్రతిభా పురస్కారాల ప్రదానం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): జిల్లాలోని అగ్నికుల క్షత్రియ, వన్నెకుల క్షత్రియ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం ఈనెల 29న జరుగుతుందని అగ్నికుల క్షత్రియ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని మూలాపేటలో ఉన్న వీర శైవకల్యాణ మండపంలో ఆదివారం ఉదయం అగ్నికుల క్షత్రియ, వన్నెకుల క్షత్రియ, వన్నెకాపు, వన్నెరెడ్డి, పల్లెకాపు, పల్లెరెడ్డి కులాలకు చెందిన పదో తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు, నీట్ ర్యాంకర్లకు పురస్కారాలు, బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. ఈనెల 28వ తేదీలోగా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 89856 37954, 94401 87261, 92464 22315 నంబర్లను సంప్రదించాలని కోరారు.

మూడ్రోజులపాటు తెలుగు భాషోత్సవాలు


తెలుగు భాషోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): పుర మందిరంలో వచ్చే ఆగస్టు 29, 30, 31వ తేదీల్లో తెలుగు భాషా ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలుగు భాష, సాహితి, సాంస్కృతిక సేవా సంస్థ వారు గురువారం తెలిపారు. అందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు, పోస్టర్లను కాకుటూరులోని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో ఆవిష్కరించినట్లు వారు నెల్లూరులో వివరించారు. తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. జిల్లా రచయితలు, రచయిత సంఘాల కూటమి సహకారంతో ఉత్సవాలు జరగనున్నాయన్నారు. కార్యక్రమంలో అధ్యయన కేంద్రం సంచాలకుడు మాడభూషి సంపత్‌కుమార్, రచయితలు డాక్టర్ పెరుగు రామకృష్ణ, టేకుమళ్ల వెంకటప్పయ్య, కేంద్ర బాలసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలు జిల్లేళ్ల బాలాజీ, డాక్టర్ గంగిశెట్టి శివకుమార్, సేవ అధ్యక్షుడు కంచర్ల సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు

మనుబోలు: విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దని గూడూరు 7వ జిల్లా అదనపు జడ్జి నాగపవన్ సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మనుబోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే మనుబోలులో సీఐ శివ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటు పడితే ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా మత్తు పదార్థాలు విక్రయిస్తుంటే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బీవీ సులోచనారాణి, కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

⇒ **పొదలకూరు:** మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలో గురువారం విద్యార్థులు, పోలీసులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్సై ఎస్‌కే హనీఫ్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దని సూచించారు. డ్రగ్స్ కోరల్లో ఇరుక్కుంటే బయటపడటం కష్టమన్నారు. అనంతరం విద్యార్థులు, అధికారులు కలిసి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, డాక్టర్లు నజ్మా, శివకృష్ణ, ఎక్సైజ్ ఎస్సై అంజయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ముత్తుకూరులో..

మండల కేంద్రం ముత్తుకూరులో విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. సీఐ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఇందుకూరుపేట: మాదక ద్రవ్యాలతో ఆరోగ్యం సర్వనాశనం అవుతోందని, ప్రతిఒక్కరూ వాటికి దూరంగా ఉండాలని ఎస్సై నాగార్జునరెడ్డి అన్నారు. ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని మండలంలోని కొత్తూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పాల్గొని, మాట్లాడుతూ కొందరు యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని, వాటిని దూరం చేసేందుకు అందరూ కలసి కట్టుగా పోరాడాలన్నారు. తొలుత విద్యార్థులతో కలిసి కొత్తూరు జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి సాయిబాబా గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. ఎక్సైజ్ ఎస్సై హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

⇒ **విడవలూరు:** స్థానిక పీఆర్ఆర్-వీఎస్ ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ దీనదయాల్, బి.సుజాత మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు అత్యంత ప్రమాదకరమని, వీటికి ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం కళాశాల నుంచి ర్యాలీగా బయలుదేరి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డి.ఈశ్వరయ్య, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మనుబోలు : విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న న్యాయమూర్తులు, సీఐ తదితరులు

యువత బాధ్యతగా వ్యవహరించాలి

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: యువత భవిష్యత్ పట్ల బాధ్యతగా ఉండాలని బుచ్చిరెడ్డిపాళెం సీఐ శ్రీనివాసరెడ్డి అన్నారు. మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కృష్ణచైతన్య డిగ్రీ కళాశాలలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల భవిష్యత్ అంధకారమవుతుందన్నారు. మత్తు పదార్థాలు ఎవరైనా అమ్ముతున్నా, కొంటున్నా తమకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఎస్సై సంతోష్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ చిరంజీవి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.


పొదలకూరు : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


ఇందుకూరుపేట : మాట్లాడుతున్న ఎస్సై


విడవలూరు: ర్యాలీలో పాల్గొన్న అధ్యాపకులు


మనుబోలు : విద్యార్థుల మానవహారం


ముత్తుకూరులో..

మర్యాదపూర్వకంగా..


పర్వతరెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న చలపతిరావు

కొడవలూరు: వైఎస్సార్‌సీపీ నగర సమన్వయకర్త, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నగరంలోని ఆయన కార్యాలయంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఆక్రమణలపై చర్యలు

వెంకటాచలం: మండలంలోని కనుపూరు చెరువు ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆక్రమణల కారణంగా ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు ఇటీవల ఫిర్యాదులు ఎక్కువయ్యాయి. దీంతో జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కనుపూరు చెరువు విస్తీర్ణం చుట్టూ జేసీబీ యంత్రంతో తవ్వించి, హద్దులు ఏర్పాటు చేస్తున్నారు.

రామలింగేశ్వరుని హుండీ కానుకల లెక్కింపు

విడవలూరు: మండలం రామతీర్థం గ్రామంలో కొలువైన రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో హుండీ కానుకల లెక్కింపును ఈఓ మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 16 నుంచి 26వ తేదీ వరకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా మొత్తం రూ.4,18,853లు వచ్చిందన్నారు. గతేడాదితో పోల్చుకుంటే రూ.3,851 రాబడి తగ్గిందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అత్తిరాల సురేష్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మానేగుంటపాడులో లార్వా సర్వే

కొడవలూరు: మండలంలోని మానేగుంటపాడులో కొడవలూరు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది గురువారం లార్వా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి లార్వా ఉండే ప్రదేశాలను గుర్తించి నిర్వీర్యం చేశారు. హెచ్ఎస్ వి.రామ్మోహన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో మురుగునీరు లేదా చెత్తాచెదారాలు నిల్వ ఉంటే దోమల ఉత్పత్తి జరిగి వ్యాధులకు మూలమవుతాయన్నారు. ఇంటి పరిసరాల్లోని తొట్టెలు, పాత టైర్లు, టెంకాయ చిప్పల్లోనూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో దోమలు కుట్టకుండా దోమతెరలు వినియోగించడం శ్రేయస్కరమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఏ షఫీఉద్దీన్, ఎంఎల్‌హెచ్‌పీ సుష్మ, ఏఎన్ఎం నదియ, ఆశా కార్యకర్త కిషోరమ్మ పాల్గొన్నారు.



అంకమ్మ తల్లికి విశేష పూజలు

విడవలూరు: విడవలూరు గ్రామ దేవతగా కొలువైన అంకమ్మతల్లికి 14వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని అర్చకుడు కొర్నా గిరి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఉదయం నుంచి అభిషేకం, కుంకుమార్చన, సాయంత్రం పూలంగా సేవ గావించారు. రాత్రి పల్లకిసేవను వైభవంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉభయకర్తలుగా డాక్టర్లు సాయిబాబా-మస్తానమ్మ దంపతులు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించగా, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


పూలంగి సేవలో అంకమ్మ తల్లి

రామాలయ నిర్మాణానికి నగదు విరాళం


నగదు అందజేస్తున్న దాతలు

పొదలకూరు: పట్టణంలో రామాలయ నిర్మాణానికి గురువారం పూకోటి రామయ్య – రమణమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, సుధాకర్ రూ.3,03,348 నగదును కమిటీకి అందజేశారు. ఇటీవల రామమందిరాన్ని తొలగించి అదే స్థలంలో రామాలయాన్ని నిర్మించేందుకు భక్తులు, ఉభయకర్తలు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి నగదు విరాళాలు సమకూర్చుకుంటున్నారు. కార్యక్రమంలో కోనం చినబ్రహ్మయ్య, తుమ్మల శ్రీనివాసులు, తుమ్మల ప్రసాద్, మందా రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ కేటాయింపులపై చర్యలు తీసుకోండి


మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

నెల్లూరు రూరల్: జిల్లాలో అభివృద్ధి పనులకు అవసరమైన భూముల కేటాయింపుపై సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో అధికారులతో భూ సేకరణపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలు రైల్ ఓవర్ బ్రిడ్జిలకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్, బుచ్చిరెడ్డిపాళెం-దగదర్తి రోడ్డు, గెలకపాడు- వీరాయపాళెం వాటర్ పైపులకు సంబంధించి విరువూరు గ్రామంలో భూ సేకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. అలాగే రామాయపట్నం పోర్టు ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు అవసరమైన భూమి వివరాలపై సమీక్షించారు. బద్వేలు- నెల్లూరు ఫేజ్-1, ఫేజ్- 2లకు సంబంధించి భూ సేకరణ పనులపై వివరాలు అడిగి తెలుసుకుని పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కృష్ణపట్నం పోర్టు ఫేజ్-3, వివిధ అటవీ అనుమతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, రెవెన్యూ డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌తో కోవూరు ఎమ్మెల్యే భేటీ

• షుగర్ ఫ్యాక్టరీ సమస్యల పరిష్కారానికి వినతి

నెల్లూరు రూరల్ : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కలెక్టర్ ఆనంద్‌తో ఆయన చాంబర్‌లో గురువారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మికుల బకాయిల చెల్లింపుపై చర్చించారు. కోవూరు నియోజకవర్గంలోని వివిధ పెండింగ్ సమస్యలను ఆమె కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

కాకాణి పూజిత పరామర్శ


వెంకటరమణయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న పూజిత

వెంకటాచలం: మండలంలోని తాటిపర్తిపాళెం గ్రామానికి చెందిన గుమ్మా వెంకటరమణయ్య కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత గురువారం పరామర్శించారు. వెంకటరమణయ్య ఈనెల 12వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పూజిత గురువారం తాటిపర్తిపాళెం వచ్చి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొణిదెన మోహన్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యుడు వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి, నాయకులు కొణిదెన విజయభాస్కర్‌నాయుడు, గుమ్మా మోహన్, డేగా శ్రీనివాసులు, మందల పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

కసుమూరు దర్గా హుండీ కానుకల లెక్కింపు

వెంకటాచలం: దక్షిణ భారతదేశంలో ఎంతో ప్రసిద్ధి చెందిన కసుమూరు గ్రామంలోని మస్తాన్‌వలీ దర్గా హుండీ కానుకల లెక్కింపు గురువారం ఉదయం ప్రారంభమైంది. వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్ శాఖ సమక్షంలో, గ్రామస్తులు, దర్గా ముజావర్ల పర్యవేక్షణలో లెక్కింపు కార్యక్రమం రెండురోజులపాటు సాగుతుందని బోర్డు అధికారులు తెలిపారు.

గతేడాది హుండీ నగదు భారీస్థాయిలో పక్కదారి పట్టిందనే ఆరోపణలు వచ్చాయి. ఈసారైనా లెక్కింపు పారదర్శకంగా జరగాలని భక్తులు కోరుతున్నారు.


నగదు లెక్కిస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

పొదలకూరు: మండలంలోని విరువూరు అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాచలం ఐసీడీఎస్ సీడీపీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు. 3 ఏళ్ల వయసు నిండిన పిల్లలను కేంద్రాల్లో చేర్పించాలని, ఐదేళ్లు నిండిన పిల్లలకు ప్రీ స్కూల్ సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సీహెచ్ ఆదినారాయణమ్మ, రమణమ్మ, పాఠశాలల టీచర్లు అనూరాధ, కల్యాణి, అంగన్‌వాడీ టీచర్లు మాధురి, చంద్రకళ, జ్యోతి, ఆయా రాధ తదితరులు పాల్గొన్నారు.


గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న పిల్లలు, సీడీపీఓ

నిమ్మకు తగ్గిన డిమాండ్

పొదలకూరు: నిమ్మ ధరలు పెరగడం లేదు. దేశవ్యాప్తంగా డిమాండ్ లేకపోవడంతో వ్యాపారులు ఎగుమతులను సైతం తగ్గించేశారు. ప్రస్తుతం కిలో నిమ్మకాయల ధర రూ.20 నుంచి రూ.25 మాత్రమే ఉంది. రైతులకు కోతలు, మార్కెట్‌కు తరలిస్తున్న ఖర్చులు కూడా గిట్టుబాటు కావడం లేదు. వచ్చిన కాయలను వ్యాపారులు రాసులుగా పోసుకుని గ్రేడింగ్ చేసి పెట్టుకుని రెండు, మూడురోజుల తర్వాత ఎగుమతులు చేసుకుంటున్నారు. దీనికి తోడు దేశావ్యాప్తంగా వాతావరణం చల్లబడటం, ఉత్తర భారతదేశంలో తేలికపాటి వర్షాలు కురుస్తుండటంతో నిమ్మకు పూర్తిగా డిమాండ్ పడిపోయింది. ఫలితంగా ఎగుమతులు భారీగా తగ్గిపోయి వ్యాపారులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు రైతులు కాయలు కోస్తే నష్టం వస్తుందని వదిలివేస్తున్నట్టు తెలుస్తోంది. నాణ్యత తక్కువగా ఉన్న కాయలనైతే చెట్లకే వదిలిపెడుతున్నారు. ప్రతి ఏడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో చలితీవ్రత అధికంగా ఉన్నా ఇంతదారుణంగా ధరలు పడిపోలేదని వ్యాపారులే అంటున్నారు. ఈ ఏడాది నిమ్మ మార్కెట్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్టు వాపోతున్నారు.



మార్కెట్‌కు వచ్చిన నిమ్మకాయలు

గణనాథుని బొమ్మలకు భలే గిరాకీ

• పోటీపడి తయారీ

పొదలకూరు: వినాయకుని విగ్రహాలకు డిమాండ్ పెరిగింది. పోటీపడి తయారు చేస్తున్నారు. కొందరు పొదలకూరు పట్టణంలో దశాబ్ద కాలంగా విగ్రహాలను తయారు చేస్తూ జీవనోపాధిగా మార్చుకున్నారు. సెప్టెంబర్‌లో వినాయక చవితి ఉండటం వల్ల ఇప్పటి నుంచే గ్రామీణ ప్రాంతాల నుంచి యువకులు వచ్చి బొమ్మలను పరిశీలించి అడ్వాన్సులు చెల్లిస్తున్నారు. రాజస్తాన్ ప్రాంతం నుంచి పొదలకూరుకు వచ్చిన కొందరు తయారీదారుల వల్ల పోటీ పెరిగింది. ఫలితంగా భక్తులకు బొమ్మల ధరలు అందుబాటులో లేవంటున్నారు. ఆరునెలలపాటు కష్టించి పనిచేస్తే వినాయచవితికి గ్రామాల్లో భక్తులకు బొమ్మలను అందించగలరు. కొందరు ఉత్సవ కమిటీ సభ్యులు పండగ రెండు, మూడు నెలల ముందుగానే తమకు కావాల్సిన డిజైన్‌ను కోరితే నైపుణ్యంతో విగ్రహాన్ని అందించే తయారీదారులున్నారు. పట్టణంలోని పద్మావతినగర్‌లో ఏటా వివిధ రకాల ఆకృతులతో బొమ్మలను తయారు చేస్తున్నారు. పెరిగిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్, సున్నం, ఇతర ముడిపదార్థాలు, రంగులు వేసేందుకు అందించే కాంట్రాక్టు తదితర లెక్కలు చూసుకుని బొమ్మల ధరలను పెంచుతున్నట్టుగా తయారీదారులు వెల్లడించారు.


పెయింట్ వేస్తూ..


రంగులద్దిన తర్వాత వినాయకుడి బొమ్మ